549) మాళవి/కాంభోజి

ప॥ తెలుపగ రానిది దేవుని మాయలు। ఫలమెఱగరు యీ పట్టిన వెఱ్ఱి॥

చ॥ పుట్టిరి దివిజులు పురుషోత్తమునం-। దట్టె యణగిరి యతనందు।
యిట్టె యీతని యిందరితో సరి। వెట్టి కొలుచుటే పెను వెఱ్ఱి॥

చ॥ హరివరముననే యందరు బదికిరి। పరుల వరములు గని బడలిరి యసురలు
యిరవెఱిగీతని నిందరి లోపల। సరిగా మొక్కుట సహజపు వెఱ్ఱి॥

చ॥ జీవాంతరాత్ముడు శ్రీవేంకటేశుడు। యేవల శ్రీలక్ష్మి యీతని దేవులు।
వేవేలు సిరులు వీరే యొసగిరని। భావించి వారికి బట్టదు వెఱ్ఱి॥